లోన్ యాప్ పేరిట మోసం

మార్ఫింగ్ న్యూడ్ ఫొటోలను ఫోన్ కాంటాక్ట్స్‌కు పంపిస్తామని బెదిరింపులు

పోలీసులకు బాధితుడు ఫిర్యాదు.. కేసు నమోదు

వెంగళరావునగర్, జూన్ 25: లోన్ యాప్ పేరిట మోసం చేశారు. అప్పుగా తీసుకున్న డబ్బుకు ఆరు రెట్లు అధికంగా వసూలు చేశారు. ఇంకా డబ్బు కట్టాల్సిందే.. లేకుంటే మార్ఫింగ్ న్యూడ్ వీడియోలను ఫోన్ కాంటాక్ట్స్ నంబర్లకు పంపిస్తామని బెదిరింపులకు గురి చేస్తుండటంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్లారెడ్డిగూడకు చెందిన ఎస్.గుర్మిత్‌సింగ్ ఇన్సూరెన్స్ ఏజెంట్‌గా పని చేస్తున్నాడు. రుణం కోసం ప్లే స్టోర్ నుంచి స్కోర్ అనలైజర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నాడు. లోన్ కోసం తన పాన్‌కార్డ్, ఆధార్ కార్డ్, బ్యాంక్ వివరాలను ఇచ్చాడు. ఈ నెల 17న రెండు విడతలుగా రూ.3,600 లను బదిలీ చేశారు. ఇలా తీసుకున్న రుణానికి గానూ ఇప్పటి వరకు కేవలం వారం రోజుల్లోనే రూ. 22,800 తిరిగి చెల్లించాడు. ఇంకా డబ్బు ఇవ్వాలని.. లేకుంటే మార్ఫింగ్ న్యూడ్ ఫొటోలను వైరల్ చేస్తామని బెదిరింపులకు గురిచేశారు. వేధింపులు ఆగకపోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మధురానగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సదస్సులో పాల్గొన్న భారత్- ఉజ్బెకిస్తాన్ దేశాల ఫార్మా రంగ ప్రతినిధులు

ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి కృషి

డాక్టర్ బుర్రా దివ్య సునీత రాజ్..

తాజ్‌కృష్ణలో 'ఇండో- ఉజ్బెకిస్తాన్ ఫార్మా బిజినెస్ ఫోరం' సదస్సు

జూబ్లీహిల్స్, జూన్ 25: భారత్– ఉజ్బెకిస్తాన్ దేశాల మధ్య ఫార్మా రంగంలో ద్వైపాక్షిక, ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఉజ్బెకిస్తాన్ రిపబ్లిక్ ఆరోగ్య మంత్రిత్వ శాఖకు భారత ప్రతినిధి, నియో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ ఎండీ డాక్టర్ బుర్రా దివ్య సునీత రాజ్ పేర్కొన్నారు. మంగళవారం హోటల్ తాజ్‌కృష్ణలో ఉజ్బెకిస్తాన్– ఇండియన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ అబ్దుల్లా అజిజోవ్, భారత్‌లో రిపబ్లిక్ ఆఫ్ ఉజ్బెకిస్తాన్ రాయబారి హెచ్‌ఈ సర్దోర్ రుస్తుంబేవ్‌తో కలిసి 'ఇండో– ఉజ్బెకిస్తాన్ ఫార్మా బిజినెస్ ఫోరం' సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు మాట్లాడుతూ.. ఈ సదస్సు ఇరు దేశాల మధ్య ఫార్మా రంగంలో వాణిజ్యం, పెట్టుబడుల అవకాశాలు మరింత పెంపొందించేందుకు దోహదం చేస్తుందన్నారు. ఇరు దేశాల మధ్య ఫార్మాస్యూటికల్ పరిశ్రమలకు ప్రయోజనం చేకూర్చే జాయింట్ వెంచర్లు, పరిశోధన సహకారం, సాంకేతికత బదిలీలకు మార్గం సుగమం అవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వైద్య పరిశ్రమ, వైద్య విద్యా రంగాల్లో పలు ఎంఓయూలు కుదుర్చుకునేందుకు ఈ సదస్సు వేదికగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉజ్బెకిస్తాన్ ఎంబసీ నుంచి రాయబారులు ఎస్.సుయరోవ్, కె.సమియెవ్, ఎస్.ఒబ్లొయొరొవ్, ఎస్.ఇషంఖనొవ్, బీవీకే రాజ్, వెలుగుబంట్ల శ్రీరోహిత్, బుఖారా ప్రాంతీయ ప్రభుత్వాధినేత మహమ్మద్జన్ రేఖనోవ్, జె.యుల్దెషెవ్, భారతీయ ఫార్మా కంపెనీలైన హెటెరో ల్యాబ్స్, భారత్ బయోటెక్, ఇతర ప్రధాన సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

బాధితులకు 60 ఫోన్లు అప్పగింత

సిటీబ్యూరో, జూన్ 25 (నమస్తే తెలంగాణ): చోరీకి గురైన, పోయిన 60 సెల్‌ఫోన్లను రికవరీ చేసిన సైబరాబాద్ ఐటీ సెల్ పోలీసులు మంగళవారం బాధితులకు తిరిగి అప్పగించారు. చోరీ, పడిపోవడం, మిస్సింగ్ తదితర కారణాలతో సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితులు సెంట్రల్ ఇక్విప్‌మెంట్ ఐడెంటీటీ రిజిస్టార్(సీఈఐఆర్) పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల ఆధారంగా సైబరాబాద్ పరిధిలో 20 రోజుల్లో చోరీ, మిస్సింగ్ అయిన సెల్‌ఫోన్లను గుర్తించి బాధితులకు అందజేసినట్లు సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ కె.నర్సింహ తెలిపారు. టెలి కమ్యూనికేషన్ శాఖ అందుబాటులోకి తెచ్చిన సీఈఐఆర్ పోర్టల్ మే 17, 2023 నుంచి పని చేస్తుందన్నారు. సెల్‌ఫోన్ పోయిన బాధితులు సీఈఐఆర్, ఎన్‌సీఆర్‌పీ పోర్టల్, 1930 హెల్ప్ లైన్‌కు ఫోన్ చేయాలని సూచించారు. సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధితులకు ఈ సెల్‌ఫోన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్, ఎస్సై రూప ఇతర ఐటీసెల్ సిబ్బంది పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్‌లో.. వేర్వేరు చోట్ల అగ్నిప్రమాదాలు

జూబ్లీహిల్స్, జూన్ 25: జూబ్లీహిల్స్‌లో మంగళవారం వరుస అగ్ని ప్రమాదాలు సంభవించాయి. జర్నలిస్ట్ కాలనీ బస్టాప్ ఎదురుగా ఉన్న బహుళ అంతస్తుల భవనంలో అగ్ని ప్రమాదం జరిగింది. పార్కింగ్ స్థలంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా వచ్చిన పొగ నాలుగో అంతస్తులోని సాఫ్ట్‌వేర్ కంపెనీ వరకు వ్యాపించడంతో ఉద్యోగులు భయాందోళనతో రోడ్లపైకి పరుగులు తీశారు. మరో ఘటనలో.. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ ముందు ఉన్న ఫ్యాబ్ ఇండియా భవనంలో అగ్ని ప్రమాదం సంభవించగా.. ఫిలింనగర్‌లోని అగ్నిమాపక శాఖ అధికారులు వెంటనే స్పందించి ఈ రెండు ఘటనల్లో ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పివేశారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

మేడ్చల్, జూన్ 25: మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం.. మంగళవారం ఉదయం తెల్లవారుజామున పటాన్‌చెరు నుంచి మేడ్చల్ వైపు వస్తున్న డీసీఎం వాహనం సుతారి గూడ వద్ద ఆగి ఉన్న కంటైనర్‌ను ఢీకొట్టింది. దీంతో డీసీఎం డ్రైవర్ వాహనం దిగి పరిశీలిస్తుండగా.. మరో కంటైనర్ వచ్చి డ్రైవర్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో డీసీఎం డ్రైవర్ రవికుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఆర్టీసీ బస్ ఢీకొని ఒకరి మృతి

కార్వాన్, జూన్ 25: ఆర్టీసీ బస్ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మరణించాడు. మరోవ్యక్తి గాయపడ్డాడు. ఈ ఘటన టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సోను, వికాస్ నగరంలో ఉంటూ.. దినసరి కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. మంగళవారం సాయంత్రం శంకర్‌పల్లిలో పనులు ముగించుకొని మొఘల్ కా నాలా నుంచి కార్వాన్ వైపు తమ ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. అయితే, రాంసింగ్‌పుర రోడ్డు వద్దకు రాగానే వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్ వీరిని తగులుతూ వేగంగా కుడి వైపు మళ్లింది. దీంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో సోను, వికాస్ కింద పడిపోయారు. ఆర్టీసీ బస్ వెనుక టైర్ సోను తల పైనుంచి వెళ్లడంతో అతడి మెదడు రోడ్డుపై పడింది. వెనుక కూర్చున్న వికాస్ తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ప్రమాదానికి కారణమైన బస్ డ్రైవర్ మాత్రం బస్సు ఆపకుండా వెళ్లిపోయాడు. సమాచారం అందుకున్న కుల్సుంపుర ఏసీపీ మునావర్, టప్పాచబుత్రా ఇన్‌స్పెక్టర్ రాములు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, ఎస్.ఐ. అబ్దుల్ ఆథిల్ తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

ఐఐసీటీలో వన్ వీక్.. వన్ థీమ్

సిటీబ్యూరో, జూన్ 25 (నమస్తే తెలంగాణ): ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ)లో వన్ వీక్.. వన్ థీమ్ కార్యక్రమాన్ని ఆవిష్కరించారు. ఈ ఏడాది డిసెంబర్ వరకు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా ఐఐసీటీ ఎనర్జీ అండ్ ఎనర్జీ డివైజెస్ అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించనున్నది. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ మాజీ డైరెక్టర్ ప్రొ. వీఎస్ఆర్‌కే ప్రసాద్, ఏఆర్‌సీఐ మాజీ డైరెక్టర్ డా. టాటా నర్సింగ రావు, ఐఐసీటీ ఇన్‌చార్జ్ డైరెక్టర్ జగదీశ్వర్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ.. రసాయనిక రంగంలో జరిగే పరిశోధనలకు ఐఐసీటీ ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. అదేవిధంగా.. శక్తి వనరుల వినియోగం, పర్యావరణ, ఆర్థిక పటిష్టతను తెచ్చేలా సుస్థిర ఇంధన వనరులను ఆవిష్కరించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన టెక్నికల్ సెషన్‌లో భాగంగా వెల్త్ ఫర్మ్ వేస్ట్, వేస్ట్ ఫెడ్ బయోరిఫైనరీస్, సుస్థిరమైన బ్యాటరీలు, ఆర్గానిక్ సోలార్ సెల్స్, హెచ్–2 మిథనాల్ వంటి అంశాలపై చర్చించారు. అనంతరం పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఏర్పాటు చేసిన ల్యాబోరేటరీని సందర్శించే అవకాశం కల్పించారు.

భారతీయ డీఎన్ఏలో ఉన్నది లౌకికత్వం కాదు.. సౌభ్రాతృత్వం

మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 25: భారతీయ డీఎన్ఏలో ఉన్నది లౌకికత్వం కాదని, సౌభ్రాతృత్వమని మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు అన్నారు. దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఎమర్జెన్సీ మాయని మచ్చగా నిలిచిపోతుందని చెప్పారు. అప్పటి ప్రధాని విధించిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఎంతో మంది పోరాటం చేసి జైలు పాలయ్యారని గుర్తు చేశారు. దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో 'నియంతృత్వం, నిరంకుశత్వం, ఎమర్జెన్సీ చీకటి రోజులు' అనే అంశంపై విద్యాసాగర్‌రావు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమర్జెన్సీ రోజుల్లో ప్రాథమిక హక్కులను సైతం అణిచివేశారన్నారు. దేశంలో నిరంకుశత్వంతో ఎమర్జెన్సీని విధించి, నియంతృత్వ పోకడలు అవలంబించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రాజ్యాంగం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ శంకర్, రామకృష్ణ, పృథ్వీ, ఝాన్సీ, కళ్యాణి, శ్రీహరి, జీవన్, కమల్ సురేశ్, సుమన్ శంకర్, రాజు, తోట శ్రీనివాస్, సాయి, గణేశ్, ధ్రువన్, హరి, ప్రసాద్, శివ, శంకర్, విక్రమ్, రాహుల్, రేవంత్, శ్రీధర్, అల్లూరి ప్రశాంత్ పాల్గొన్నారు.

మెడికల్ షాపులో సోదాలు.. ఇంజెక్షన్లు సీజ్

సిటీబ్యూరో, జూన్ 25 (నమస్తే తెలంగాణ): నిబంధనలకు విరుద్ధంగా బండ్లగూడలో మెఫెనట్రమైన్ ఇంజెక్షన్ బాటిళ్లను విక్రయిస్తున్న మహ్మద్ షా ఫహద్‌ను సీసీఎస్ స్పెషల్ జోనల్ క్రైమ్ టీమ్ అదుపులోకి తీసుకుంది. డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ సిబ్బందితో కలిసి దుకాణంలో సోదాలు నిర్వహించారు. మత్తునిచ్చే ఇంజెక్షన్లను నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న దుకాణాదారుడిని అదుపులోకి తీసుకొని, అతడి వద్ద నుంచి 190 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. విచారణ అనంతరం స్వాధీనం చేసుకున్న మందులతో పాటు నిందితుడిని డ్రగ్ కంట్రోల్ అధికారులకు అప్పగించినట్లు సీసీఎస్ డీసీపీ శ్వేత తెలిపారు.

హైదరాబాద్ అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వర్తించిన పాటిల్ హేమంత్ కేశవ్ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్‌గా బదిలీ కావడంతో కలెక్టరేట్‌లో మంగళవారం ఆయనను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సత్కరించారు. అదనపు కలెక్టర్ కదిరవన్, డీఆర్ఓ వెంకటాచారి, ఆర్డీఓలు మహిపాల్, దశరథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. - సిటీబ్యూరో, జూన్ 25 (నమస్తే తెలంగాణ)

డాబర్ కంపెనీ పేరిట దగా..

బాధిత మహిళ నుంచి రూ.55 వేలు వసూలు చేసి టోకరా

వెంగళరావునగర్, జూన్ 25: డాబర్ కంపెనీ పేరిట దగా చేశారు. వర్క్ ఫ్రమ్ హోమ్ పేరిట డాబర్ ప్రొడక్ట్స్ ఆన్‌లైన్ పోర్టల్‌తో ఓ మహిళను సైబర్ మోసగాళ్లు మోసగించి రూ.55వేలు టోకరా వేశారు. బాధిత మహిళ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం.. వెంగళరావునగర్ నివాసి మమత మియాపూర్‌లోని బెస్ట్ యాక్సిమ్ సర్వీసెస్‌లో పని చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో వర్క్ ఫ్రమ్ హోం ఉద్యోగానికి ఆన్‌లైన్‌లో వచ్చిన ప్రకటన చూసిన ఆమె ఆకర్షితురాలైంది. పెట్టుబడి ఏమైనా పెట్టాలా.. అని మమత అడిగితే.. అవసరం లేదని కంపెనీ నిర్వాహకులు చెప్పారు. స్కానర్ పంపి.. ముందుగా వంద రూపాయలు చెల్లించి ఖాతాను యాక్టివేట్ చేసుకోవాలని చెప్పడంతో బాధితురాలు అలాగే చేసింది. వెబ్‌సైట్ వివరాలను షేర్ చేసింది. జాబ్ వర్క్‌కు సంబంధించిన విషయాలను ట్యూటర్ పద్మిని తన స్క్రీన్ షాట్లను షేర్ చేసింది. జూన్ 20న రూ.1,100 జోడించి వర్క్ చేస్తే రూ.600 కమీషన్ లభించింది. దీంతో ఆ వెబ్‌సైట్ డాబర్ కంపెనీదేనని ఆమెకు నమ్మకం కలిగింది. ఈ విధంగా ఐదు ఆర్డర్లకు గానూ పలు దఫాలుగా రూ.55 వేలు చెల్లించింది. నేరగాళ్లు ఇంకా డబ్బు కట్టాలని చెప్పడంతో తాను మోసపోయానని గ్రహించి బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీ అప్రకటిత ఎమర్జెన్సీ పాలనకు ముగింపు పలకాలి

తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు వలిగొండ నరసింహ

సమావేశంలో మాట్లాడుతున్న వలిగొండ నరసింహ

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 25: ప్రధాని నరేంద్రమోదీ తమ పదేళ్ల అప్రకటిత ఎమర్జెన్సీ పాలనకు ముగింపు పలికి, ప్రజాస్వామ్య పరిపాలన అందించాలని తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు వలిగొండ నరసింహ పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో నరసింహ మాట్లాడారు. మోదీ పాలనలో అనేక మంది పౌర హక్కుల నాయకులు, మేధావులను అకారణంగా సుదీర్ఘ కాలం పాటు జైళ్లలో బంధించి పౌరహక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. దేశ జీవన విధానమైన భిన్నత్వంలో ఏకత్వం, లౌకికవాదం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను విస్మరించి పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. మతం పేరుతో ప్రజలను విభజిస్తూ, దేశానికి వెన్నెముకలా నిలిచే రైతులపై నిర్బంధం ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా బలమైన ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పార్థు, అభిలాష్, కల్యాణ్, మహిపాల్, భూమన్న పాల్గొన్నారు.

మర్యాద పూర్వకంగా..

జీహెచ్ఎంసీలో జోనల్ కమిషనర్లుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి...

– సిటీబ్యూరో, జూన్ 25 (నమస్తే తెలంగాణ)

28 నుంచి 'హైదరాబాద్ రియలైజేషన్ టూర్'

హైదరాబాద్ రియలైజేషన్ టూర్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సహజ యోగ ప్రతినిధులు

కొండాపూర్, జూన్ 25 : సహజ యోగా ద్వారా చేకూరే ప్రయోజనాలు అందరికీ తెలిసేలా నగరంలో 'హైదరాబాద్ రియలైజేషన్ టూర్'ను ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు సహజ యోగ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు గౌరు కృష్ణ తెలిపారు. మంగళవారం చందానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..' హైదరాబాద్ రియలైజేషన్ టూర్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూన్ 28న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో, 29న నిజాం కాలేజ్ గ్రౌండ్స్‌లో, 30న చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియంలో సాయంత్రం 5 గంటలకు సహజ యోగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు దేశ, విదేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.

స్వర్ణగిరికి ప్రత్యేక బస్సులు

సిటీబ్యూరో, జూన్ 25 (నమస్తే తెలంగాణ): స్వర్ణగిరి ఆలయ సందర్శనకు వెళ్లే భక్తుల కోసం గ్రేటర్‌లో ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్టు ఈడీ వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'టెంపుల్ టూరిజం స్పెషల్'లో భాగంగా జేబీఎస్ నుంచి ఉదయం 7, 8గంటలకు, మధ్యాహ్నం 2.50, 3.50 గంటలకు, ఉప్పల్ నుంచి ఉదయం 7.30, 8.30, 10.30, 11.35 గంటలకు, మధ్యాహ్నం 3.20, 4.20, 6.18, 7.25 గంటలకు బస్సులు అందుబాటులో ఉంటాయని వివరించారు. స్వర్ణగిరి నుంచి జేబీఎస్‌కు మధ్యాహ్నం 12.10, 1.10, రాత్రి 8.00, 9 గంటలకు బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. కాగా, జూబ్లీ బస్టాండ్ నుంచి స్వర్ణగిరికి ఈ ఎలక్ట్రిక్ మెట్రో ఎక్స్‌ప్రెస్ నాన్ ఏసీ టికెట్ ధర రూ.100, ఉప్పల్ నుంచి రూ.80 ఉంటాయని వివరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★ వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

WATER PROOFING

★ సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, స్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం॥ గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. NT-333884

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-334237

GRE/IELTS - హోం ట్యూషన్స్

★ అమెరికా వెళ్లాలనుకునే విద్యార్థులకు వారి ఇంటి వద్దనే SAT/GRE/IELTS కోచింగ్ – 30 సం॥ల అనుభవం కలిగిన ట్రైనర్‌చే ఇంగ్లీష్ & మ్యాథ్స్ చెప్పబడును. Abroad Avenues. Ph: 7337553535. NT-333702

CHITS

★ కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. వేంకెట్ చిట్స్ కలవు. ఫోన్: 8464919899. NT-333891

SERVICES

★ కోర్టు కేసులతో బాధపడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? మీ కేసులు మీరే వాదించుకోండి. (Party in Person) మీకు న్యాయ సలహాలు ఇస్తాము. GLS, L.B.Nagar, Hyd., ఫోన్: 7893011777, 7702771626. NT-334242

OLD AGE HOME

★ కొత్తగా స్థాపించిన హోమ్‌లో వృద్ధులు, వృద్ధ దంపతులు, బెడ్ పేషెంట్లకు భోజనం + వసతి, మెడికల్ రీజనబుల్ రేట్లతో సర్వీస్ చేయబడును. అతిథి సీనియర్ సిటిజన్స్ హోమ్, మూసారాంబాగ్. Ph: 9550012955. NT-333897

★ వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-333820

★ ఒమేగా హోంకేర్: పంట/ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665. NT-327737

PLOT FOR SALE

★ TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలప్స్. Ph: 7569805677. NT-327662

★ బీబీనగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ప్లాట్లు 75% లోన్‌తో/రామగిరి దగ్గర్లో DTCP & ఫాం ప్లాట్లు EMIతో కలవు. 9666703666. NT-320396

★ 101 Acres: HMDA & DTCP Approved Premium Villa & Commercial Plots 16,500 to 22,000 @ Srisailam Road / Maheshwaram & Sagar Road. Ph: 9900043444 / 9966632101. NT-325809

★ FOXCONN Estates 25 Acers HMDA Villa Plots with Club House, Nr. Kongara Collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961. NT-333873

★ గజం: 2,500/-కే విజయవాడ హైవే నార్కట్‌పల్లి దగ్గర 4 లైన్స్ రోడ్డు ప్రక్కన ఫామ్ ల్యాండ్ వెంచర్‌లో స్విమ్మింగ్‌పూల్, ఫామ్ హౌస్, ఎర్రచందనం & పండ్ల మొక్కలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్స్ కలవు. సంప్ర: 9666695886. NT-326005

FLAT FOR SALE

★ కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-333892

HOUSE FOR SALE

★ Triplex Villas @ Kompally, just 100m away from Main Road, BUA 3200 Sft., Ground + 2 + Pent House, 4BHK, Home Theater, Gym, 2 Car Parkings: 7989823139, 9866809090. NT-327849

WANTED

jobs Apply Now!

★ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు అనుభవం కలిగిన మార్కెటింగ్ మేనేజర్స్/టీమ్ లీడర్స్ Male/Female కావలెను. Age: 20 yrs. above. సంప్ర: 9885760766. NT-326011

★ అర్జెంట్‌గా సెక్యూరిటీ గార్డ్స్, వార్డ్ బాయ్స్, ఆయాస్ కావలెను. M/F, D/N స్పాట్ జాయినింగ్, ఎల్.బి.నగర్, హస్తినాపురం, బి.ఎన్.రెడ్డి నగర్, వనస్థలిపురం ఏరియాలలో. 8106220510, 8367511960. NT-326008

★ రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339520

★ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు సిబ్బంది కావలెను. *Sales Executives-20 Nos.: Salary + Incentives. *Sales Managers-10 Nos.: Salary + Incentives. *Tele Callers-05 Nos.: Salary + Incentives. Call me: 7842229101, 6303886898. NT-333707

★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన సిబ్బంది కావలెను. ME / MM / SMM / AGM మీరు పనిచేసే ప్రతి ఒక్కరికీ ఉత్తమ అవకాశం మేము Ph: 9000333325ని సపోర్ట్ చేస్తాము. NT-339516

CHANGE OF NAME

★ I, GADDAM SIVARANJANI, D/o. G Krishna, R/o. 6-3-902/A/S/1/2, Raj Bhavan Road, Durga Nagar Colony, Somajiguda, Erramanzil, hyderabad-82. I intend to Change My Name as GADDAM VRINDA, D/o. G.Krishna after My Marriage reason that as the Astrology. NT